

# నాతో రా... నీతో తీసుకు రా

— అశ్విని

**బ**దిలీ కోసం ప్రయత్నించినంత కాలం బెంగుళూరు నుంచి బదిలీ కాలేదు. ఇప్పుడు బెంగుళూరు వదిలి వెళ్ళాలని లేదు. కాని ఇప్పుడు బదిలీ అయ్యాడు. ఇన్నాళ్ళూ ఇష్టంలేని బెంగుళూరులో మనసు ఖాళీగా ఉంచుకుని భారంగా రోజులు గడిపాడు రాజేష్. గత కొద్ది నెలలుగా అతని మనసంతా భాగ్యలత దోచుకుంది. కంటి నిండా కునుకు పట్టి కొన్ని నెలలైంది. ప్రేమ వ్యాధికి కోరిన స్త్రీ సహచర్యం ఒక్కటే మందు. భాగ్యలత చేతిని తానందుకోలేక పోతే రాజేష్‌కి ఆ వ్యాధి ఇక జన్మలో నయం కాదు.

ఆఫీసులో బదిలీ ఉత్తర్వులు చూసుకుని విచారంలో మునిగిపోయి ఉన్నాడు రాజేష్. ఆఫీసు మేనేజర్ భాగ్యలత లోపలికొచ్చి చిరునవ్వుతో పలకరించింది.

"మొత్తానికి మీ కోరిక తీరింది సార్. మీరు బెంగుళూరు వచ్చిన దగ్గర్నుంచీ విశాఖ బదిలీ కావాలని కోరుకున్నారు. కదా!" అభినందన పూర్వకంగా అంది భాగ్యలత.

కాని ఫలించవలసింది ఈ కల కాదు. ఒకనాడు అనూహ్యంగా వచ్చిన ఆ కల. ఆ కల ఫలించకపోతే రాజేష్‌కి ఇక జీవితమే లేదు. అతని ముఖం నిర్జీవంగా ఉంది. ఏదో పోగొట్టుకున్న వాడిలా విచారగ్రస్తుడై ఉన్నాడు రాజేష్. ఎదుటి కుర్చీలో ఆశీనురాలైన భాగ్యలత మధురమైన చిరునవ్వుని తదేకంగా పరిశీలించాడు. ఎప్పటికి ఆ నవ్వు తన స్వంతమవుతుందో...?!

* * *

రెండేళ్ళ క్రితం బెంగుళూరుకి అయిష్టంగానే అధికారిగా వచ్చాడు రాజేష్. ఆ కార్యాలయంలో ఆరేళ్ళ క్రితం కొన్నాళ్ళు పనిచేశాడు. అధికార బాధ్యతలు స్వీకరించిన రోజున అతని ఆఫీసు సిబ్బంది ఎదురొచ్చి ఆహ్వానించారు. రాజేష్ కళ్ళు మాత్రం ఆఫీసు మేనేజర్ భాగ్యలత కోసం ఆత్రంగా వెతికాయి. సిబ్బంది అందర్నీ పాత పరిచయంతో పలకరిస్తూ కొద్ది అడుగుల దూరంలో చిరునవ్వు చిందిస్తూ నుంచున్న భాగ్యలతని సమీపించాడు రాజేష్.

"బావున్నావా లతా?" మృదువుగా అన్నాడు రాజేష్.

చిరునవ్వుతో సమాధానం చెప్పింది లత.

"నేను గుర్తున్నానా?" అడిగాడు రాజేష్.

"లేకపోవడమేమిటి సార్! అప్పట్లో ఏ సమస్య వచ్చినా మీతోనే కదా సార్ నేను మాట్లాడేదాన్ని" లత మాటల్లో ఎంతో వినయం, అణకువ, సంస్కారం ఉట్టిపడ్డాయి.

భాగ్యలతని కన్నార్పకుండా జాలిగా చూశాడు రాజేష్. ఆరేళ్ళ క్రితం అదే కార్యాలయంలో వేసవి ఎండలకి చెమటలో ఆమె నుదుటి మీద తిలకం కరిగిపోతోంటే "ఫ్యాన్ క్రింద కూర్చో లతా...! ఎంత సేపు రుమాలుతో చెమటని తుడుచు కుంటావు?" అని ఆప్యాయంగా అనే వాడు రాజేష్. అతను బదిలీ అయిన కొన్నాళ్ళకి, ఆమె నుదుటి తిలకాన్ని శాశ్వతంగా తుడిచివేశాడు దేవుడు. ప్రపంచ బాధని తన బాధగా భావించడం రాజేష్ లక్షణమైతే, మంచివాళ్ళకి కష్టాలు కలిగించడం దేవుడి లక్షణం. భాగ్యలత ఒంటరితనాన్ని ఎలా భరిస్తోందో? తన మనసుని అర్థం చేసుకునే వ్యక్తి ఆమె కష్టసుఖాల్లో పాలు పంచుకోవాలని లేదా?' భాగ్యలత గురించి ఏవేవో ఊహింపసాగాడు రాజేష్.

విధి నిర్వహణ ప్రారంభించాడు రాజేష్. ప్రతి నెల కొన్ని జిల్లాలు తిరగాలి. ఆఫీసు వాహనాన్ని ఎప్పటికప్పుడు కండిషన్‌లో పెట్టించి రాజేష్ క్యాంపులు తిరగడానికి ఏర్పాట్లు చేసింది లత.

"కార్లో కొత్త టేప్ రికార్డర్ ఎవరు పెట్టించారు?" డ్రైవర్‌ని అడిగాడు రాజేష్.

"మేనేజర్ మేడంగారు పెట్టించారు. తమరు రోజుల తరబడి ప్రయాణాలు చెయ్యాలి కదు సార్! అందులోనూ తమరెప్పుడూ శాస్త్రీయ సంగీతం వింటుంటారు కదు సార్! అందుకే మేనేజర్ గారు క్రొత్త టేప్ రికార్డర్ తెప్పించారు" అన్నాడు డ్రైవర్.

రాజేష్ మనసు ఆనంద డోలికలా ఉంది.

రెండు జిల్లాల పర్యటన ముగించుకుని రాత్రి ఆలస్యంగా ఇంటికి తిరిగి వచ్చాడు. డైనింగ్ టేబుల్ మీద హాట్‌ప్యాక్‌లో టిఫిన్ ఉంది.

"ఎవరు తెప్పించారు?" వాచ్‌మాన్‌ని అడిగాడు రాజేష్.

"తమరు శనివారం రాత్రి టిఫిన్ చేస్తారని మేడంగారు తెప్పించి పెట్టారు" అన్నాడు వాచ్‌మాన్.

అతని పట్ల భాగ్యలత చూపించే బాధ్యతకి తృప్తిగా నవ్వుకున్నాడు రాజేష్.

ఒకరోజు భాగ్యలతతో ఆఫీసు విషయాలు చర్చిస్తున్నాడు రాజేష్. ఆమెను కొద్దిసేపు కన్నార్పకుండా గమనించాడు. భాగ్యలత ఒక మేలిమి బంగారపు బొమ్మ. అందచందాలకు తోడు చదువు, చదువుకి తగ్గ సంస్కారం, విశాలమైన కళ్ళు, అద్దాల వంటి చెక్కిళ్ళే కాదు, విశాలమైన మనసు కూడా వుందామెకు. ఇంతటి అనురాగాల రాశిని జీవిత భాగస్వామిగా చేసుకున్న యువకుడు ఆమె కోసం పోయే ప్రాణాన్ని కూడా బలవంతంగా ఆపుకోవాలి. "ప్చ్! విధి వైపరీత్యానికి కారణాలేమిటి? భగవంతుడు చేసే పనులకు అర్థమేమిటి? అర్థం లేని కట్టుబాట్లు, బూజు పట్టిన సంప్రదాయాలని ప్రక్కకు నెడితే భాగ్యలతకి జీవిత కాలపు ఒంటరితనం ఉండదుగా! పిచ్చిపిల్ల" బాధగా నిట్టూర్చాడు రాజేష్.

మరొక రోజు...

ఆఫీసులో ఫైల్స్ చూస్తుండగా గుమాస్తా లోపలికొచ్చాడు.

"సార్! ఈ చలాన్స్ మీద సంతకం చెయ్యండి" అన్నాడు గుమాస్తా.

"ఏమిటివి?" సంతకం చేస్తూ అన్నాడు రాజేష్.

"ఇన్‌కం టాక్స్ సార్. ఈ సంవత్సరం తమరికి నలభై వేల రూపాయలు పన్ను పడింది" అన్నాడు గుమాస్తా.

స్వంత విషయాలను గురించి పెద్దగా పట్టించుకోని రాజేష్ ఆ మొత్తానికి చెక్కు రాసి డబ్బు తెప్పించి అతని చేతికిచ్చాడు. సాయంత్రం భాగ్యలత అతని ఛాంబర్‌లోకి వచ్చింది.

"ఏమిటి సార్? నలభై వేలు కడతారా? ఆ మధ్య మీ నాన్నగారి అనారోగ్యానికి చాలా ఖర్చైందన్నారు. ఆ బిల్లులున్నాయా?" అంది భాగ్యలత.

ఆ బిల్లులు తీసి ఇచ్చాడు రాజేష్.


"చూశారా! ముప్పయి ఆరు వేలు తగ్గుతుంది. మీరు కట్టాల్సింది నాలుగు వేలే!" అని ముప్పయి ఆరు వేల రూపాయలు తిరిగి ఇచ్చివేసింది భాగ్యలత. ఆమె సాత్వికతకు, బాధ్యతాయుతమైన వైఖరికీ మరో ఉదాహరణ దొరికింది రాజేష్‌కి.

ఆఫీసు పని పూర్తిగా మేనేజర్‌కి వదిలేసి తాను క్యాంపుల్లో గడప నారంభించాడు రాజేష్. ఈ ఉద్యోగం పేరు చెప్పి కర్నాటకలోని పుణ్య క్షేత్రాలతో పాటు నెలకోసారి తిరుమలేశుని తృప్తిగా కావల్సినంత సేపు దర్శించే భాగ్యం కలిగింది రాజేష్‌కి. కాలచక్రం గిర్రున తిరిగింది సంవత్సరన్నర గడిచింది.

ఒక రోజు,

తెలతెలవారుతోంది.

"నిద్దర లేవనీ లతా! ఈ రోజు మైసూర్ క్యాంపుకెళ్ళాలి" భాగ్యలత విశాలమైన నుదుటి మీద ముద్దాడుతూ అన్నాడు రాజేష్.



"ఊహూఁ వద్దు" రాజేష్ చేతిని తన చేత్తో పెన వేసుకుని గోముగా అంది లత.

ఆమె శరీరం మీదికి దుప్పటి లాగి తాన్ను మంచం దిగాడు రాజేష్.

మెలకువ వచ్చింది రాజేష్‌కి. ఒక్కసారి చుట్టూ కలియజూశాడు. ఎంతసేపటికీ ఆ కలని మర్చిపోలేకుండా ఉన్నాడు.

'ఎక్కడో నా మనసులో ఆ ఆలోచన లేకపోతే అలాంటి కల ఎందుకొచ్చింది? అంటే నేనామెను ఆ విధంగా చూస్తున్నానా?' తన మీద తానే ప్రశ్నల వర్షం కురిపించుకున్నాడు రాజేష్.

తాను భాగ్యలత గురించి ఏనాడూ అలా ఊహించుకోలేదు. మరి ఆ కలకి అర్థమేమిటి? ఒక్కసారిగా రాజేష్ మనసంతా భాగ్యలతతో నిండిపోయింది. గడచిన సంవత్సరన్నర కాలంలో జరిగిన సంఘటనలన్నీ ఒకటొకటే రాజేష్ కళ్ళ ముందు మెదిలాయి. బెడ్‌రూంలో మంచం, దుప్పట్ల దగ్గర్నుంచి వంటింట్లో గ్యాస్ స్టవ్ దాకా అన్నీ ఆమె సమకూర్చినవే. సరిగ్గా రాజేష్ అభిరుచికి తగిన డోర్ కర్టెన్లు తెప్పించింది. ఇంట్లో ఏ వస్తువు చూసినా అవి భాగ్యలత చెరగని ముద్రలతో ఉన్నాయి. ఇన్‌కమ్‌టాక్స్ ప్లానింగ్ దగ్గర్నుంచి ప్రతి చిన్న విషయం తానే స్వయంగా ఎంతో శ్రద్ధగా చూసింది.


ఆఫీసు పనిలో ఆమె కార్యేషు దాసి, రాజేష్‌కి తగిన సలహాలివ్వడంలో కరణేషు మంత్రి. ఎప్పుడైనా పని వత్తిడి వల్ల ఇంటికి వెళ్ళకపోతే అతని ఆకలిని కనిపెట్టి టిఫిన్ ఏర్పాటు చేయడంలో భోజ్యేషు మాత. పేరుకు తగినట్లు రూపేచ లక్ష్మి. ఎంత పనిభారం మీద పడ్డా విసుగూ, విరామం లేకుండా చెయ్యడంలో సహనం ధరిత్రి. ఆమె రాజేష్‌కి షట్కర్మయుక్త మైనస్ శయనేషు రంభ. ఆ మిగిలిన ఒక్క ధర్మాన్నీ గుర్తు చెయ్యడానికే రాజేష్‌కి ఆ కల వచ్చి వుండవచ్చు.

"నా కోసం ఇంత చేసిన భాగ్యలత కోసం నేనేం చెయ్యాలి? ఆమెకి ముక్కు పుడక చేయించనా? ప్రతి రోజూ నాక్కనువిందు చేయడానికి నాకు నచ్చిన రంగుల్లో పట్టు చీరలు కొననా?" ఆలోచింపసాగాడు రాజేష్.



రాజేష్ మానసిక స్థితి పూర్తిగా మారిపోయింది. అనుక్షణం తిరుమలేశుని అభయ హస్తాన్ని మనసులో తల్చుకుంటూ ఆయన దర్శనంతో పరవశించే రాజేష్ మనసులో దేవుడి స్థానంలో భాగ్యలత చోటు చేసుకుంది. అతని భక్తిపూర్తిగా రక్తిలోకి విరక్తి అనురక్తిలోకి మారిపోయాయి. రాజేష్ పరిస్థితి దేవదేవి వలలో పడి శ్రీరంగనాథుణ్ణే విస్మరించిన విప్రనారాయణకి ఏ మాత్రం తీసిపోదు. కాని ఆనాటి దేవదేవి తన వింత సోయగాలతో విప్రనారాయణలో మోహాలు రేకెత్తించి ఆధ్యాత్మికానందాన్ని భగ్నం చేసినా దానికి బదులు భౌతిక సౌఖ్యాన్నిచ్చి అతని జీవితం రక్తిభక్తులు సమ్మేళనం చేసింది. కాని రాజేష్‌లో దైవభక్తిని పూర్తిగా హరింపజేసిన భాగ్యలత అలా చేస్తుందా? ఇప్పుడు రాజేష్ ఒక జీవిస్తున్న మనిషి కాదు, ఓ కదిలే యంత్రం.

ఇన్నాళ్ళూ క్యాంపు నుంచి తిరిగి బెంగుళూరు వస్తుంటే చిరాగ్గా వుండేది. కాని ఇప్పుడు క్యాంపు



వెళ్ళాలని లేదు. బెంగుళూరులోనే వుంటూ ఆఫీసులో ఫైల్స్ చూసుకుంటూ భాగ్యలతతో పిచ్చాపాటీ మాట్లాడుకుంటూ కాలక్షేపం చెయ్యాలనుంది. రోజూ సాయంత్రం అయ్యేసరికి ఇంటికి పోవాలనుకునే రాజేష్‌కి ఇప్పుడు ఆఫీసుని వదిలిపెట్టి రావాలని లేదు. క్యాంపు వెడితే భాగ్యలత ఫోన్ కోసం ఆత్రంగా క్షణం యుగంలా ఎదురుచూస్తాడు. పెళ్ళయిన ఉద్యోగి కూడా క్యాంపుకు వెళ్ళినప్పుడు అతని భార్య ఫోన్ కోసం అంతగా ఎదురుచూడడు.

పదిహేనవ సారి తిరుమల దర్శించాడు రాజేష్. గతంలో ఆ కలియుగ వైకుంఠాన్ని అత్యంత భక్తి భావంతో దర్శించేవాడు. ఎప్పుడు తిరుపతి వెళ్ళినా అలిపిరి దగ్గర కారు ఘాట్‌రోడ్డు ఎక్కగానే అప్రయత్నంగానే 'గోవిందా' అనే వాడు. కారు ఏడు కొండలు ఎక్కుతుంటే 'అదివో అల్లదివో శ్రీహరివాసము' అనుకుంటూ ఆ బ్రహ్మ కడిగిన పాదాన్ని దర్శించాలని అతని మనసు కుతూహలపడేది. కాని ఇప్పుడు భాగ్యలతతో కలిసి 'సగిణపు మంచం మీద జగడపు చవవుల' ముచ్చట్లు చూడాలనిపించింది. ఆమె సింగారించుకునే గంధపు పొడి అతనిపై చల్లేదెప్పుడో అనిపించింది. ఆమె బింకపు కూటమిలో పెనుగులాడుతూ ఆ చెమటల్లో పరిమళము ఆస్వాదించేదెప్పుడోననిపించింది.

కళ్ళు మూసినా తెరిచినా భాగ్యలత తప్ప ఈ లోకంలో మరేదీ కనబడట్లేదు రాజేష్‌కి. ఇది ఎంత పెద్ద ప్రపంచం! ఇందులో ఎంత విజ్ఞానం! ఎంత మంది మహానుభావులున్నారు! ఎంత మంది గాయకులు, శాస్త్రవేత్తలు, మేధావులు, విజ్ఞులు,

## కొత్త ఫ్రెండ్స్

*బాలీవుడ్ ఇండస్ట్రీలోని నటులు ఎప్పుడు స్నేహితులవుతారో ఎప్పుడు విరోధులవుతారో చెప్పడం చాలా కష్టం. ఇటీవల షూటింగ్‌లో గాయపడ్డ ఐశ్వర్యారాయ్‌ని చూడ్డానికి అక్షయ్ హాస్పిటల్‌కు వెళ్ళాడట. ఆ సమయంలోనే అక్షయ్‌కు, ఐస్‌కు మధ్య ఫ్రెండ్షిప్ ఏర్పడింది. అంతేకాదు, ఐశ్వర్య, అక్షయ్ ఇద్దరూ ఒకేసారి షిరిడీ, నాసిక్ దర్శించడానికి వెళ్ళారట. అక్షయ్ ఫ్యామిలీకి ఐస్ ఇప్పుడు మంచి ఫ్రెండ్‌గా మారి పోయింది. ఈ ముచ్చట ఎన్నాళ్ళో!*

సర్వజ్ఞులు... ఆస్వాదించటానికి ఎంత ప్రకృతి సౌందర్యం ఉంది! కాని ఒక్క స్త్రీకి మనుసులో చోటిచ్చేసరికి మొత్తం ప్రపంచం చీకటైపోతుంది. ఆ ఒక్క హృదయేశ్వరి తప్ప తక్కిన ప్రపంచమంటూ ఇంకేమీ ఉండదు. మై గాడ్! స్త్రీకి ఇంతటి బలమైన ఆకర్షణ శక్తి పురుషుడికి ఇంతటి ప్రేమ బలహీనత కలిగించిన దేవుడు మగాడా? ఆడదా?

మనసంతా వికలమైపోయింది రాజేష్‌కి. రోజూ భాగ్యలతని చూస్తూ ఆమె తన స్వంతం కాదని బాధపడుతూ ఇక ఆ ఊళ్ళో ఉద్యోగం చెయ్యడం కష్టం. అలాగని ఆమెను మరిచిపోవడమూ అసాధ్యం. ఇక మిగిలిన కర్తవ్యం! 'నేను నిన్ను ప్రాణప్రదంగా ప్రేమిస్తున్నా'నని నేరుగా చెప్పడమే. మరి బెడిసికొడితే? ఉన్న స్నేహం, పరస్పరం గౌరవం కూడా మట్టికరుస్తాయి. ఆమెకేదో కష్టం కలిగి కంట తడి పెడితే ఆ కన్నీళ్ళను అతని చేత్తో తుడిచే చనువు కూడా రాజేష్‌కివ్వని భాగ్యలత అతని మనసులోని కోరికని చెప్తే ఊరుకుంటుందా? ప్రేమించడం చట్టం శిక్షించ గల నేరం కాదు. అదే నేరమైతే ఈ లోకంలో ఎంతమందికి దారుణమైన శిక్ష పడాలి? మనిషి

## భూతం ట్రెండ్

*బాలీవుడ్‌లో ఒకో సమయంలో ఒకో ట్రెండ్ వస్తూ ఉంటుంది. కొన్ని ట్రెండ్స్ వినడానికి మరీ విచిత్రంగా ఉంటాయి. వాటిల్లో ఒక భూతం ట్రెండ్. అక్కడ ప్రస్తుతం భూతం ట్రెండ్ జోరుగా సాగుతోంది. రామ్‌గోపాల్ వర్మ 'భూత్' చిత్రం తరువాత భూతం చిత్రాలు ఎక్కువై పోయాయి. ఇప్పుడు రీసెంట్‌గా టబూ కూడా అలాంటి భూతం చిత్రంలో నటిస్తోంది. ఆ సినిమా పేరు 'హవా' చిత్రంలో భూతం హీరోయిన్‌ను రేప్ చేస్తుంది.*

చేసే ఏ నేరానికైనా చట్టం నుంచి శిక్ష తప్పించుకోవచ్చు. కానీ స్త్రీని ప్రేమించిన నేరానికి అదే స్త్రీ విధించే శిక్ష నుంచి తప్పించుకోవడం ఎవరికీ శక్యం కాదు. "స్త్రీల విషయం నాకు తెలియనది కాదు. ఇష్టమైన మగాడు ఆమె రక్తాన్ని కళ్ళ జూసినా, ఆమెను పదిమందిలో అవమానించినా సంతోషంగా భరించి ఆ మగాణ్ణి మరింతగా ప్రేమిస్తుంది. ఇష్టంలేని వ్యక్తి ఆమెను ఎంతగా ఆరాధించినా అతని పట్ల సాటి మనిషి అన్న భావన కూడా వుండదు. స్త్రీ నాంచ చిత్తం దేవోన జాతి, కుతో మనుష్యం? స్త్రీ మనసులో ఏముందే ఆమెను సృష్టించిన దేవుడికే తెలియదు. ఇక మనుష్యులకెలా తెలుస్తుంది? కక్ష కార్పణ్యాల్లో, పగ ప్రతీకారాల్లో మనిషి విజయం సాధించాడు. కాని ప్రేమానురాగాల్లో ఎప్పుడూ అపజయమే చవిచూశాడు.


భారంగా రోజులు గడుస్తున్నాయి.

ఒక రోజు...

ఎప్పటి లాగే విచారగ్రస్తమైన ముఖంతో ఆఫీసులో అతని ఛాంబర్‌లో కూర్చుని టపాలు చూస్తున్నాడు రాజేష్. ఇంతలో అతనికి బదిలీ ఉత్తర్వులు ఫ్యాక్స్ ద్వారా వచ్చాయి. అది చూసి షాక్ తిన్నాడు.

* * *

బెంగుళూరులో అదే రోజు సాయంత్రం ఉద్యోగ బాధ్యతలు అప్పగించి సిబ్బంది ఇచ్చిన వీడ్కోలు విందుకు హాజరయ్యాడు రాజేష్. దూరంగా నుంచున్న భాగ్యలతని కారు దగ్గరికి రమ్మని సైగ చేశాడు. దగ్గరకొచ్చింది లత.






**"వాచ్‌మెన్" దేనికి?**

గంట గంటకీ "వాచీ" చూసుకోడానికి!

✧ ✧ ✧

**"అబల" "సబల"గా ఎప్పుడవుతుంది?**

"అన్యాయం" చేసినోడి గూబ "తబలా" వాయించినప్పుడు!

✧ ✧ ✧

**"పసిబిడ్డ తల్లి, పుట్టింటి నుంచి ఏం తెచ్చుకుంటుంది?**

"పాత గుడ్డలు"!

✧ ✧ ✧

**"పెట్టుబడి లేని వ్యాపారం" ఏది?**

"యాచకవృత్తి"!

✧ ✧ ✧

**"వేసవికాలం"లో "కరెంటుకోత"కి "తోడు" ఏది?**

"ఉక్కబోత"!

✧ ✧ ✧

**"సంపాదన"లో పడ్డవాడికీ, మంచానపడ్డ వాడికీ "తేడా" ఏమిటి?**

మొదటివాడికి "తీరిక" ఉండదు, రెండో వాడికి "ఓపిక" వుండదు!

✧ ✧ ✧

**తారల "విరాళాలు" లక్షల్లో ఉంటాయెందుకని?**

తీసుకునే "పారితోషికం" కోట్లల్లో ఉంటుంది కాబట్టి!

✧ ✧ ✧

**సినిమా "అభిమాని"కి "సంతోషం" ఎప్పుడు కలుగుతుంది?**

"రిలీజ్ డే" రోజున "సినిమా టిక్కెట్" దొరికినప్పుడు!

✧ ✧ ✧

**"బస్"లు కూడా "ఆకాశం"లో ఎగరగలిగితే...?**

గంటకో "యాక్సిడెంట్" (టీ.వి.లో) చూడొచ్చు!

✧ ✧ ✧

**"శ్రీమతి" నిండుగా ఎప్పుడు నవ్వుతుంది?**

ప్రతి నెలా ఒకటో తేదీన!

❋


"లతా! ఇన్నాళ్ళూ నీకు నా మనసు విప్పిచెప్పని విషయం ఈ రోజు చెప్తున్నాను. మోడువారుతున్న నా జీవితం నీలాంటి అనురాగాల రాశి ఆనందానికి అంకితమైతే నా జీవితానికో అర్థం, పరమార్థం కలుగుతాయి. నిన్ను పొందని నా బ్రతుకు వ్యర్థమే. ఇద్దరం ఒకే నౌకలో దూరదూరంగా కూర్చుని ప్రయాణిస్తున్నాం. మన మధ్య దూరం తగ్గితే ఇద్దరం జీవిత నౌకని సంతోషంగా నడుపుకోవచ్చు. నిన్ను ప్రేమించడంలో నాకేదో తృప్తి, ఆనందం ఉన్నాయి. నిన్నే ఇంతగా ప్రేమిస్తున్నానంటావా? ఈ లోకంలో నీ కంటే అందగత్తెలు, ధనికులు, విద్యాధికులు ఉన్నారు. కానీ నీ లాంటి మంచి మనసున్న స్త్రీ నా కంట పడలేదు. అందుకే నిన్ను ప్రాణప్రదంగా ప్రేమిస్తున్నాను. నీ గతాన్ని గురించి నేను ప్రశ్నించను. వర్తమానంలో తెలివితేటలతో మంచి నిర్ణయం తీసుకుంటే భవిష్యత్తు శోభాయమానంగా తీర్చిదిద్దుకోవచ్చు. ఇన్నాళ్లూ నీకు కంటతడి పెట్టించే సంఘటనలే జరిగాయి. ఆ కంట తడి తుడిచేవాణ్ణి చేరుకో. నిన్ను చూసేంత వరకూ పునర్జన్మ ఉండకూడదనీ, జన్మరాహిత్యం కోసం ప్రయత్నించాను. కానీ నీ లాంటి దేవతని చూశాక నీ కోసం మళ్ళీ జన్మించాలనుంది. బాగా ఆలోచించుకుని నాకు ఫోన్ చెయ్యి. నా మనసుని అర్థం చేసుకునే మనసుంటే నాతో రా..." అని కారు స్వయంగా స్టార్ట్ చేసుకుని కొద్ది అడుగుల దూరం వెళ్ళి ఆగాడు. ఎందుకో అన్నట్లు భాగ్యలత వెంబడించింది.

"చెప్పడం మరిచిపోయాను. నువ్వు నా ఇంట్లోకి కొన్న వస్తువులన్నీ ఒక్కటీ వదలకుండా తీసుకెళ్తున్నాను. ఎందుకో తెలుసా? వాటిలో నిన్ను అనుక్షణం చూసుకోవడానికి. నాది మాత్రం నీ దగ్గర వదిలేస్తున్నాను. దాన్ని నీతో తీసుకురా..." అని చెప్పి ఆమెకు మళ్ళీ మాట్లాడే అవకాశమివ్వకుండా వేగంగా కారు పోనిచ్చాడు రాజేష్.

ఆ మరుసటి రోజు....

రాజేష్ పట్ల ఎంతో బాధ్యత గల భాగ్యలత అతను ఖాళీచేసిన క్వార్టర్‌కి వెళ్ళి అంతా కలియవెతికింది. అక్కడ ఏ వస్తువూ కనబడలేదు.

బెంగుళూరు విమానాశ్రయంలో విశాఖపట్నం విమానం కోసం ఎదురుచూస్తున్న లాంజ్‌లో కూర్చున్నాడు రాజేష్. సమయం 10 గంటలు. అతని మనసులో భాగ్యలత మెదులుతోంది. భాగ్యలతకి ఓసారి ఫోన్ చెయ్యాలనిపించింది. వెంటనే సెల్ ఫోన్ తీసి ఆమె ఆఫీసు నెంబర్



## నీళ్ళతో అందం-ఆరోగ్యం

సాధారణంగా చాలా మంది నీటిని దాహం తీర్చుకోవడానికి మాత్రమే తాగుతారు. కానీ నీటిలో ఉన్న కొన్ని అద్భుత గుణాలు మనల్ని అధిక ఆరోగ్యవంతులుగా, అందంగా తయారు చేస్తాయన్న విషయం అతి కొద్ది మందికి మాత్రమే తెలుసు.

శరీరాన్ని ఆరోగ్యంగా, కాంతివంతంగా తయారుచెయ్యడానికి నీరు ఎంతో ఉపకరిస్తుంది. చర్మాన్ని మృదువుగా, మెరిసేలా చెయ్యడమే కాక, చర్మం ఎండిపోకుండా ఉండేందుకు నీరు సహాయపడుతుంది. ప్రతిరోజూ కనీసం ఎనిమిది నుంచి పది గ్లాసుల నీరు తాగటం వల్ల శరీరంలో తేమ శాతం తగ్గకుండా ఉంటుంది. దీనివల్ల శరీర కాంతి పెరుగుతుంది.

ఉదయం లేవగానే రెండు గ్లాసుల నీరు తాగడం ద్వారా ఉదర సమస్యలను నివారించవచ్చు.

రక్తపోటుతో బాధపడేవారు ఎక్కువ నీటిని సేవించాలి.

సన్నబడాలనుకునేవారు భోజనానికి ముందు రెండుగ్లాసుల నీరు తాగితే ఆహారం తక్కువ తీసుకుంటారు. దీనితో బరువు తగ్గి సన్నబడే అవకాశం ఉంది.

పిల్లలకు పాలిచ్చే తల్లులు రోజుకు కనీసం పది నుంచి పన్నెండు గ్లాసుల నీరు తాగడం మంచిది. ఎందుకంటే, వీరిలో పిల్లలకు పాలు ఇవ్వడం వలన నీటి శాతం తగ్గిపోతూ ఉంటుంది.

ఉపవాసం ఉన్న రోజుల్లో మిగతా రోజుల్లో కంటే నీటిని ఎక్కువ తాగాలి. ఈ సమయంలో పేగులకు విశ్రాంతి లభిస్తుంది కాబట్టి మూత్రం ద్వారా ఉదరంలోని మలినం బయటకు వచ్చేస్తుంది.

తక్కువ నీటిని సేవించడం వలన మలబద్ధం రావడానికి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. కాబట్టి నీటితో అందం, ఆరోగ్యం ముడిపడి ఉన్నాయి. ❀

---

డయల్ చేశాడు.

"హలో..." ఫోన్ తీస్తూ అంది భాగ్యలత.

"నేను లతా! అర్జెంటుగా కంప్యూటర్ డాక్యుమెంట్స్‌లో బి.ఎల్ అనే ఫైలు తీసి ప్రింటౌట్ నాకు విశాఖ ఫ్యాక్స్ చెయ్యి. జాగ్రత్త. అది అతి రహస్యం!" అన్నాడు రాజేష్.

వెంటనే ఫైల్ ఓపెన్ చేసి ఆశ్చర్యపోయింది భాగ్యలత. ఆ ఫైల్‌లో భాగ్యలత అనే పేరు ఓ వెయ్యిసార్లు టైప్ చెయ్యబడి ఉంది తప్ప మరేమీ లేదు.

వెంటనే రాజేష్ సెల్‌కి ఫోన్ చేసి "నిజంగా ఆ ఫైల్ ప్రింటౌట్ తీసి ఫ్యాక్స్ చెయ్యమంటారా?" అంది భాగ్యలత.

ఆమె ఆ ఫైల్ తీసి చూడ్డంతోటే అతని మనసు భాగ్యలతకి అర్థమైందని గ్రహించాడు రాజేష్.

"ఓ... సారీ! నేను చెప్పింది ఫైల్ విషయం కాదు. నా టేబుల్ సొరుగులో ఓ డస్ట్ ఇరేజర్ ఉంది. అది తీసి చూడు. అంతా అర్థమవుతుంది" అన్నాడు రాజేష్.

తీసి చూసింది లత. కొన్నాళ్ళ క్రితం ఆమె అతని ప్రక్కనే నించుని ఫ్యాక్స్ మెసేజ్‌లు పంపేటప్పుడు ఆమె పొడవైన కురుల నుంచి రాలిన ఓ తల వెంట్రుకని ఆప్యాయంగా ఆ డస్ట్ ఇరేజర్‌కి చుట్టి భాగ్యలత ఆఫీసుకు రాని రోజున దాన్ని ప్రేమానురాగాలతో చూసేవాడు. అది చూసి నవ్వుకుంది భాగ్యలత.

విశాఖ విమానాశ్రయంలో విమానం దిగాడు రాజేష్. గతంలో రాజేష్‌తో అదే జిల్లాలో పనిచేసిన సిబ్బంది అభిమానంతో విమానాశ్రయానికి వచ్చారు. రాజేష్ ఎప్పుడు విశాఖ వచ్చినా అతని మిత్రుల మధ్య అతని ముఖం కళకళలాడేది. కాని. ఇప్పటి రాజేష్ అప్పటి రాజేష్ కాదు. అతని ముఖచిత్రం తీవ్ర విషాదంతో నిండి వుంది. కదిలే యంత్రంలా వెళ్ళి కారులో కూర్చున్నాడు. వెనక సీటులో అతని ప్రక్కనే ఇంజనీరు కూర్చున్నాడు. కారు ఆసీలుమెట్ట దాటి ఎదురుగా ఉన్న రోడ్డు మీద వేగంగా పరుగెడుతోంది.

"సార్! తమరు డ్యూటీలో చేరే ముందు అమ్మవారి గుడిలో కుంకుమార్చన చేయించండి. తమరికి అంతా శుభం జరుగుతుంది" అన్నాడు ఇంజనీరు. సరేనన్నాడు రాజేష్. కారు గుడి ముందు ఆగింది.

"అయ్యా! పేరు, గోత్రం చెప్పండి" అన్నాడు పూజారి.

"వశిష్ఠ గోత్రం, పేరు రాజేష్. భార్య పేరు భాగ్యలత, అమ్మాయి పేరు స్వాతి..." అన్నాడు రాజేష్.

ఆ గోత్ర నామాలతో అర్చన చేసి పూలు, కుంకుమ రాజేష్ చేతిలో పెట్టాడు పూజారి.

వాటికేసి చూస్తూ, "వీటివల్ల నాకేమిటి ఉపయోగం? వీటినందివ్వటానికి నాకెవరున్నారు?" విపరీతమైన మనోవేదనతో నిట్టూరుస్తూ గుడి వరండాలో కూర్చున్నాడు రాజేష్. పది నిముషాలు గడిచాయి. సెల్ ఫోన్ మ్రోగింది. తీసి హలో అన్నాడు.

"నేనండీ! భాగ్యలతని మాట్లాడుతున్నాను. కాదూ... మీ 'భార్య లత'ని మాట్లాడుతున్నాను" ఆయాసంతో వగరుస్తూ ఆనందంతో మృదువుగా అంది భాగ్యలత.

ఆమె మాటలకి పాడె మీదున్న శవానికి ప్రాణమొచ్చి లేచినట్లు కటిక దరిద్రునికి విందు భోజనం దొరికినట్లు, విచారగ్రస్థుడైన రాజేష్‌కి అవధులు దాటిన ఆనందం కలిగింది. ఒక్కసారిగా పట్టరాని ఆనందంతో ఆకాశానికి ఎగరాలనిపించింది.

"ఛార్జి తీసుకున్నారా?" అడిగింది భాగ్యలత.

"ఇంకా లేదు... ఇప్పుడే అమ్మవారి గుడిలో మనిద్దరి పేర కుంకుమార్చన చేయించాను. ఇంక నువ్వు అక్కడ భాగ్యలతగా ఉండనవసరం లేదు. ఇక్కడ నా 'భార్య లత'గానే ఉండొచ్చు. కాదు, నా సౌభాగ్యలతగానే వుండొచ్చు. వెంటనే నువ్వూ, పాప మధ్యాహ్నం విమానంలో విశాఖపట్నం వచ్చేయండి" ప్రేమపూర్వకంగా అన్నాడు రాజేష్.

"అలాగేనండీ... పాప కూడా డాడీని చూడాలంటోంది..." అంది భాగ్యలత.

ఆ మాటలకి రాజేష్ ఆనందంతో మరింత ఉక్కిరిబిక్కిరయ్యాడు.

"ఇంక ఆలస్యం చెయ్యకు. వెంటనే బయల్దేరు" రాజేష్ గొంతులో ఆత్రం.

"అది సరే...ఇక్కడేదో ఒక్కటి మాత్రం వదిలేశానన్నారు. ఏమిటది?" అంది భాగ్యలత.

"నా మనసు. దాన్ని నీతో తీసుకురా..." అని భాగ్యలతని అతని సౌభాగ్యలతగా అతని జీవితంలోకి ఆహ్వానించడానికి విమానాశ్రయానికి బయల్దేరాడు రాజేష్. ❀